# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

కామ్రేడ్, తేది.19-09-2019

## కృతజ్ఞతలు

బి.ఎస్.ఎన్.ఎల్.లో గుర్తింపు యూనియన్ల గూర్చి తేది. 16-09-2019న దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగినాయి. తెలంగాణ రాష్ట్రంలో ఎన్.ఎఫ్.టి.ఇ. నాలుగు జిల్లాలలో గెలిచింది. అవి ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లా అన్ని వెరిఫికేషన్లలో విజయం సాధించుతూ ముందున్నది, కరీంనగర్ జిల్లా వరుసగా మూడవ సారి గెలుపొందినది. ఆదిలాబాద్ జిల్లాలో అనుకున్నట్లుగానే స్వల్ప మెజార్టీతో గెలిచింది. ఇక హైదరాబాద్ జిల్లా 18 సంవత్సరముల తర్వాత మెజార్టీతో గెలుపొందినది. ఈ విజయానికి అలుపెరుగకుండా శ్రమించిన కార్మికులకు మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అదే విధంగా నిజామాబాద్ జిల్లాలో గెలుపు దగ్గరలోకి వచ్చి ఆగింది, సంఘారెడ్డి జిల్లాలో కొత్త జిల్లా కార్యదర్శి అయిననూ గతం కన్నా తక్కువ ఓట్ల తేడాతో యున్నాము. ఇక నల్గొండ, ఖమ్మం మరియు వరంగల్‌లో ఎక్కువ మెజార్టీతో వెనుకబడి వున్నాము. మరియు సర్కిల్ ఆఫీసులో కూడా గెలుపునకు చాలా దూరంలో ఉన్నాము. ఈ మూడు, నాలుగు జిల్లాల కార్యదర్శులు సర్కిల్ కార్యవర్గ సభ్యులు చురుకైన కార్యకర్తలు కష్టించి గెలుపు పొందాలని ఆరాటపడ్డారు. అది వీలుకాక పోయింది. అయినా వారి పోరాట పటిమకు విప్లవాభివందనములు తెలియచేస్తున్నాము.

ఇక పోతే మనం రాష్ట్రంలో 1847 ఓట్లు పొందాము, కాగా ఎంప్లాయీస్ యూనియన్ వారికి 2248 ఓట్లు వచ్చినవి.

ఆల్ ఇండియాలో మనకు 39,132 (35.32%) ఓట్లు రాగా ఎంప్లాయీస్ యూనియన్‌కు 48,127 (43.44%) ఓట్లు వచ్చినవి. ఇక మిగిలిన యూనియన్లకు విడివిడిగా 5% లోగా ఓట్లు వచ్చినవి.

ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించుటలో మేనేజ్‌మెంట్ నిష్పక్షపాతంగా వ్యవహరించినది. వారికి కృతజ్ఞతలు.

కామ్రేడ్, మన బాధ్యతలు ఇంకా పెరిగినవి. ముందు మనము బి.ఎస్.ఎన్.ఎల్. సంస్థను కాపాడుటకు నడుం కట్టాలి. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ నెలసరి జీతాలు ఇచ్చుటలో కార్మికులను, ఉద్యోగులను ఆందోళనలోనికి నెట్టి వేస్తుంది. గత నాలుగు నెలల నుండి బ్యాంకు లోనులు, సొసైటీ రికవరీలు, ఎల్.ఐ.సి. ప్రిమియములు మరియు యూనియన్ చందాలు జీతాల నుండి రికవరీ చేసిన వాటిని సంబంధిత హెడ్స్‌కు పంపడం లేదు. కార్మికులు చాలా ఆందోళనలో ఉన్నారు. వి.ఆర్.ఎస్. రిటైర్‌మెంట్ వయస్సు తగ్గించుట బి.ఎస్.ఎన్.ఎల్. రివైవల్ ప్లానుపై ఇప్పటికీ స్పష్టత లేదు.

కావున పైన తెలియజేసిన సమస్యలను ఒక కొలిక్కి తేవలసిన బాధ్యత మనందరిపై ఉన్నది.

మీరందరు ఎన్నికలలో ఇచ్చిన తీర్పును గౌరవిస్తాము. మునుముందు కూడా మీ అందరి సహకారాలు ఉండాలని కోరుచున్నాము.

ఈ ఎన్నికలలో సహకరించిన బ్రాంచ్, జిల్లా కార్యదర్శులకు, సర్కిల్ కార్యవర్గ సభ్యులకు మరియు కార్యకర్తలందరికీ సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియచేస్తుంది.

*ఉద్యమాభివందనములతో...*

(ఎ.రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి,

తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్థిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**